క్లుప్తంగా

దళిత సేవారత్న అవార్డుకు ఎంపిక



సిరికొండ: మండల కేంద్రానికి చెందిన జిల్లా గోసంగి సంఘం అధ్యక్షుడు మల్లెల సాయిచరణ్ దళిత సేవారత్న అవార్డుకు ఎంపికయ్యాడు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్‌ల జయంతి ఉత్సవాలలో సాయి చరణ్‌కు ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు భైరి వెంకటేషం ఈ అవార్డును ప్రదానం చేశారు. గోసంగి సంఘం రాష్ట్ర నాయకులు మహేందర్, రాజేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతోనే ఫలితాలు



ధర్పల్లి: పిల్లలకు ప్రతిరోజు ఇంటి వద్ద వ్యాయామాలు చేయిస్తేనే ఫలితం ఉంటుందని ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ధర్పల్లి భవిత సెంటర్లో తెలంగాణ సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపి చేశారు. ఇంటి వద్ద చేయాల్సిన వ్యాయామాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మురళి, తదితరులున్నారు.

ముగ్గురికి ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ వార్షిక సర్వసభ్య సమావేశంలో ముగ్గురికి ఎక్సలెన్స్ అవార్డులు ప్రదానం చేశారు. ఆదివారం హోటల్ వంశీలో జరిగిన ఈ సమావేశంలో అవార్డు గ్రహీత వంశీకృష్ణకు ఆరోగ్య సంరక్షణ విభాగం కింద, అమన్ కేడియా పేపర్ పరిశ్రమ, సుభాష్ భైరా విశ్వ అగ్రోటెక్నో వ్యవసాయ ఆధారిత సేంద్రియ ఎరువుల స్టార్టప్ విభాగం కింద ఎక్సలెన్స్ అవార్డులను ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దినేష్‌రెడ్డి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి రాజీవ్ దువా, కోశాధికారి గంగాధర్‌రావు, ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రావు, సహాయ కార్యదర్శి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

సీనియర్ న్యాయవాది మదన్ మోహన్ మృతి



మదన్ మోహన్ రాజ్

ఖలీల్‌వాడి: నిజామాబాద్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మదన్ మోహన్ రాజ్(86) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈయన 1962 నుంచి న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. న్యాయవాదులు, న్యాయమూర్తులు సంతాపం తెలిపారు. సంతాప సమావేశంలో అదనపు జిల్లా జడ్జిలు శ్రీనివాస్‌రావు, షౌకత్ జహాన్‌సిద్దిఖీ, సీనియర్ సివిల్ జడ్జిలు సౌందర్య, భవ్య, గిరిజ, బార్ అధ్యక్షులు దేవదాసు, ఉపాధ్యక్షులు ఆశ నారాయణ ఉన్నారు.

ఉత్సవాల కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా నాంపల్లి



నిజామాబాద్‌నాగారం: మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా రేణిగుంట నాంపల్లిని జయంత్సి ఉత్సవాల కమిటీ వర్కింగ్ చైర్మన్ మేడి పాపయ్య నియమించారు. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణతో పాటు ఈ నెల 14న సెక్రటేరియట్‌లో జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం ఉత్సవాల కమిటీ కన్వీనర్‌గా రేణిగుంట నాంపల్లి వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లాలోని దళిత సంఘాల ప్రతినిధులు ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో నాంపల్లిని సత్కరించారు. ఆయన మాట్లాడుతూ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు, మేడి పాపయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతినిధులు దండు శేఖర్, బాబురావు, పోసాని,శ్రీనివాస్ పాల్గొన్నారు.

జ్యోతీబా పూలే మహనీయుడు

- ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దాం
- బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్



విగ్రహాన్ని శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు



నగరంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: మహాత్మా జ్యోతీబా పూలే స్త్రీ విద్య, బీసీ కులాల అభ్యున్నతి, సమాజంలో అసమానతలను రూపుమాపడం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఓబీసీ మోర్చా, అర్బన్ నియోజకవర్గం ఆధ్వర్యంలో నగరంలోని వినాయక్‌నగర్‌లోగల పూలే విగ్రహాన్ని శుభ్రం చేసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ.. 11న మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని నిర్వహిస్తున్నామన్నారు. పూలే సామాజిక స్ఫూర్తి అని, అటువంటి మహనీయుడిని నిరంతరం స్మరించుకోవాలని, ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గిరిబాబు, పట్వేవార్ మారుతి, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడకూ ఓబీసీ – ఇంటింటికీ బీజేపీ

సుభాష్‌నగర్: నగరంలోని 47వ డివిజన్‌లో వాడవాడకూ ఓబీసీ – ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్ మాట్లాడుతూ.. బడుగు, బలహీనవర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని మోదీ పథకాలు అమలుచేస్తున్నారని తెలిపారు. ఆయుష్మాన్ భారత్, ఉచిత బియ్యం పంపిణీ, తదితర కార్యక్రమాలు ప్రవేశపెట్టారన్నారు. ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణ అభివృద్ధి జరగాలంటే డబుల్ ఇంజిన్ సర్కారు రావాలని, రాష్ట్రంలో బీజేపీకి బీసీలు పట్టం కట్టాలని కోరారు.

ఘనంగా అంసా 10వ వార్షికోత్సవం



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

నిజామాబాద్‌నాగారం: మాలల అస్తిత్వం, ఆత్మగౌరవం, అభివృద్ధియే అంసా ప్రాథమిక లక్ష్యమని అంసా రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ తెలిపారు. ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్(అంసా) పదవ వార్షికోత్సవాన్ని నిజామాబాద్ నగరంలోని ఆర్ అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పది సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలలో అంసా నిర్వహించిన చైతన్య కార్యక్రమాలను తెలంగాణ పోరాటంలో అంసా పోరాట పటిమను గుర్తు చేశారు. మాల సామాజిక వర్గ విద్యార్థులు శ్రద్ధతో చదువుతూ పోరాడాలని సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించాలన్నారు. ఈ నెల 30న ఉస్మానియా యూనివర్సిటీలో మాలల మేధోమథన సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. సీనియర్ దళిత నాయకులు దండు చంద్రశేఖర్, మాలమహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజ్ పాల్గొన్నారు.

నృత్యంలో మరింత రాణించాలి



నిజామాబాద్ సిటీ: పేరిణి, కూచిపూడి నృత్యోత్సవంలో పాల్గొన్న విద్యార్థులను విజయ్ స్కూల్ కరస్పాండెంట్ ప్రభాదేవి సోమవారం అభినందించారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ 10వ వార్షికోత్సవం సందర్భంగా దీజ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు నృత్యాలను ప్రదర్శించారు. సోలో విభాగంలో నిజామాబాద్ విజయ్ పాఠశాల విద్యార్థులు నృత్యాలను ప్రదర్శించి నవరస నాట్యకేళి అవార్డులను, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థులను కరస్పాండెంట్ ప్రభాదేవి అభినందిస్తూ నృత్యంలో మరింత రాణించాలని ఆకాంక్షించారు.

వైభవంగా సిద్ధి వినాయక స్వామి కల్యాణం



సిద్ధివినాయకుడి కల్యాత్సవంలో పాల్గొన్న భక్తులు

నిజామాబాద్‌సిటీ: గాయత్రినగర్‌లోని సిద్ధి వినాయకస్వామి దేవాలయం 23వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో ఉదయం 11 గంటలకు సిద్ధి వినాయకస్వామి వారి కల్యాణమహోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులకు మహా అన్నదానం చేశారు. సాయంత్రం 6.30 గంటలకు వినాయకస్వామి పల్లకీసేవ, డోల్సోత్సవం, చతుర్వేద సహిత అవధారయ పూజలు, మహా హారతి, తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఆలయ వ్యవస్థాపకులు మచ్చ చంటయ్య, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

అయుత చండీ యాగంలో అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ సిటీ: నగరంలో జరుగుతున్న 79వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల పాల్గొన్నారు. యాగంలో భాగంగా శ్రీ రుద్ర అమృత పాశుపతాస్త్ర హోమాలు, దశ సహస్ర పార్థివ లింగాలతో లింగార్చన, లక్షబిల్వార్చన, రుద్రక్రమార్చన కార్యక్రమాలు జరిగాయి.

సీతారాముల కల్యాణ తలంబ్రాల అందజేత



ఖలీల్‌వాడి: భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలను నగరంలోని మాధవనగర్‌లోని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వెంకటరమణ దంపతులకు సోమవారం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఉషాదేవి అందజేశారు. కార్యక్రమంలో డిపో–1 మేనేజర్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): ముదక్‌పల్లిలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ఏర్పాటుకు గ్రామాభివృద్ధి కమిటీ, యువకులు సోమవారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా యువకులు మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. గ్రామస్తులందరి సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శివాజీ విగ్రహ ఏర్పాటుకు గ్రామ నాయకుడు సంగ్యానాయక్ విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో వీడీసీ ప్రతినిధులు, యువకులు భూపతి, మల్లేష్, శంకర్ గౌడ్, ఈదుల సాయిలు,మచ్చ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మానసిక మహాసభలకు జిల్లా వైద్యుడు



న్యూరో సైకియాట్రిస్ట్ విశాల్ ఆకుల

నిజామాబాద్ సిటీ: పశ్చిమబెంగాల్ రాజధాని కలకత్తాలో ఈ నెల 14 నుంచి 16 వరకు జరుగనున్న ప్రపంచ మానసిక మహాసభలకు జిల్లాకు చెందిన ప్రముఖ న్యూరో సైకియాట్రిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ విశాల్ ఆకులకు ఆహ్వానం అందింది. ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ సార్క్ దేశాలైన భారత్, శ్రీలంక, పాకిస్తాన్, భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లు సంయుక్తంగా ఈ మహాసభలను నిర్వహిస్తున్నాయి. ఈ సమావేశంలో ప్రపంచవ్యాప్తంగా వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ సమావేశంలో యువ వైద్యులలో నాయకత్వ లక్షణాలు, అధునాతన వైద్య బోధనలో వస్తున్న నూతన విధానాల గురించి మాట్లాడాల్సిందిగా తనకు ఆహ్వానం అందినట్లు విశాల్ తెలిపారు.

సమాచారం..

రేపు బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖ ప్రారంభం



సిరికొండ: కొండాపూర్‌లో కొత్తగా బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు శాఖను బుధవారం ప్రారంభిస్తున్నట్లు సిరికొండ బ్రాంచ్ మేనేజర్ జయప్రకాష్, అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, గ్రామ సర్పంచ్ రమేష్, తూంపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ అబ్బాస్‌లు సోమవారం తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజర్ మన్మోహన్ గుప్తా, ఎన్‌డీజీఎం గోవింద్ ప్రసాద్ వర్మ, డిప్యూటీ జోనల్ హెడ్ రాజశేఖర్‌లు వస్తున్నట్లు తెలిపారు.

కలిసొచ్చే పార్టీలతో ఉద్యమాలు చేస్తాం



మాట్లాడుతున్న సీపీఎం, సీపీఐ నేతలు

ఖలీల్‌వాడి: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలని చౌకగా ప్రైవేటు వ్యక్తులకు ధార దత్తం చేస్తోందని, బీజేపీ ఆగడాలపై కలిసొచ్చే పార్టీలతో ఉద్యమాలు నిర్వహిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ ఒకే దేశం ఒకే పన్ను నినాదంతో జీఎస్టీ తెచ్చి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించలేక పోయారన్నారు. ఒకే దేశం ఒకే పన్ను అనే బీజేపీ ఒకే దేశం ఒకే కులం అని ఎందుకు అనడం లేదని కేంద్ర నాయకత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరీక్షా పత్రాల లీకేజీలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు ఓమయ్య, రాజేశ్వర్, సాయిలు, ముజీబ్, హైమద్ పాల్గొన్నారు.

జార్జిరెడ్డి వర్ధంతి సభలను జయప్రదం చేయండి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న తెయూ వీసీ రవీందర్, పీడీఎస్‌యూ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): పీడీఎస్‌యూ వ్యవస్థాపకులు, ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార జార్జిరెడ్డి 51వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ కోరారు. తెయూ క్యాంపస్ ఆవరణలో సోమవారం వర్ధంతి సభ పోస్టర్లను వీసీ రవీందర్, ఇంచార్జీ రిజిస్ట్రార్ విద్యావర్ధిని చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ..జార్జిరెడ్డి విద్యార్థుల సమస్యలపై అనేక ఉద్యమాలను నిర్మించిన వ్యక్తి అని కొనియాడారు. తెయూ ప్రిన్సిపాల్ సీహెచ్ ఆరతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి



వినతి పత్రం అందజేస్తున్న ఎంఎస్‌ఎఫ్ నేతలు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్ ఆవరణలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎంఎస్‌ఎఫ్ నాయకులు సోమవారం వీసీ రవీందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుపై త్వరలో ఓ నిర్ణయం తీసుకుంటానని విద్యార్థి సంఘ నాయకులకు వీసీ హామీ ఇచ్చారు. ఎంఎస్‌ఎఫ్ నాయకులు చెల్లపల్లి దినేష్ మాదిగ, దుర్గం సురేష్ మాదిగ, చక్రి, ఎస్.సైమల్ పాల్, నరేష్, రాజేందర్, రమణ తదితరులున్నారు.

అటెన్షన్ ప్లీజ్.. ప్రమాదకరంగా కల్వర్టు



మోపాల్ శివారులోని కల్వర్టు

మోపాల్ శివారులో మూలమలుపు వద్ద కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. కల్వర్టు పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశముంది. గతంలో కల్వర్టు వద్ద ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం బోర్గాం(పి) నుంచి వడ్డెర కాలనీ వరకు రోడ్డు మరమ్మతు పనులు చేపడుతున్నారు. ఆ కల్వర్టును కూడా నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

– మోపాల్(నిజామాబాద్‌రూరల్)

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: ప్రవీణ్, డీఈ, ఆర్‌అండ్‌బీ శాఖ

ఫోన్ నంబర్ : 8500818732

ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యం

ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా



క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

నిజామాబాద్‌నాగారం: ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సదుపాయాలు మెరుగు పరిచి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 27 మంది లబ్ధిదారులకు సోమవారం ఆయన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గర్భిణీలకు సాధారణ ప్రసవాలు చేస్తూ ప్రభుత్వ ఆస్పత్రులు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. నగర మేయర్ దండు నీతూ కిరణ్ ,నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆర్మూర్ రోడ్డులో ఉన్న పృథ్వీ అపార్టుమెంట్ ప్రాంతంలో నూతనంగా రూ.16 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే బిగాల భూమి పూజ నిర్వహించారు. నగర మేయర్ దండు నీతూ కిరణ్, స్థానిక కార్పొరేటర్ మీసాల సవిత, పృథ్వి అపార్టుమెంట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

6వ డివిజన్‌లోని పార్కు పరిశీలన

నగరంలోని 6వ డివిజన్ వినాయక్‌నగర్‌లోని పార్క్‌ని ఎమ్మెల్యే పరిశీలించారు. పార్కు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రజలు, ఎమ్మెల్యేను కోరారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని స్థానిక మహిళలు కోరారు. మాజీ మేయర్ ఆకుల సుజాత, 6వ డివిజన్ కార్పొరేటర్ ఉమారని శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘన్‌పూర్‌లో బలగం సినిమా ప్రదర్శన



ఘన్‌పూర్‌లో సినిమాను చూస్తున్న గ్రామస్తులు



డిచ్‌పల్లి: ఘన్‌పూర్‌లో సోమవారం రాత్రి బలగం సినిమాను ప్రదర్శించారు. గ్రామంలోని యువకులు ఆదివారం సాయంత్రం సమావేశమై సినిమా ప్రదర్శించాలని నిర్ణయించారు. ఇందుకోసం తలా కొంత డబ్బులు విరాళంగా జమచేసుకున్నారు. ఆ డబ్బులతో సోమవారం రాత్రి 7.30 గంటలకు సినిమాను తెరపై ప్రదర్శించారు. ఆ సమయంలో గ్రామంలోని కేబుల్ నెట్‌వర్క్ సరఫరాను నిలిపివేశారు. సినిమా చూడడానికి మహిళలు, పిల్లలు, వృద్ధులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం



సిరికొండ: పందిమడుగులో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ సర్దార్ భాగ్యలక్ష్మీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోహన్, బీఆర్‌ఎస్ నాయకులు గంగ నర్సయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,500	వెండి (కిలో)	73,730
22 క్యారెట్స్	54,852		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	క్యాప్సికం	40	60
బెండకాయ	35	50	గాజరుగడ్డ	15	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	20	40	దోసకాయ	10	20
బీర్నిసుకాయ	50	70	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిగడ్డ	8	15
వంకాయ	40	60	గోబిపువ్వు	20	40
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	12	25	చిక్కుడుకాయ	40	60
పుదీనా	20	40			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్–1– దసరా–(తెలుగు),1.10,4.15 7.20,10.25

స్క్రీన్–2– రావణాసుర–(తెలుగు),10.45 మీటర్ –(తెలుగు),1.35 ది పోప్స్ ఎక్సార్సిస్ట్–(ఇంగ్లీష్),4.40 దేశముదురు –(తెలుగు) –2డీ, 7.25,10.30

స్క్రీన్–3– రావణాసుర–(తెలుగు)– 1.40,4.30,7.20,10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– రావణాసుర –(తెలుగు) –10.00, 1.05,4.10,7.15,10.20

స్క్రీన్–2 – మీటర్–(తెలుగు) –1.25,4.15 దసరా –(తెలుగు)– 7.05,10.20

స్క్రీన్–3– జాన్‌విక్ చాప్టర్–4 (ఇంగ్లీష్)–12.40 భోళా–(హిందీ)–2డీ –4.10 మీటర్–(తెలుగు)–7.20;10.10

స్క్రీన్–4– రావణాసుర –(తెలుగు),12.00 2డీ–ది సూపర్–ఎం–(ఇంగ్లీష్) ,3.05,7.45 ది పోపెస్ ఎక్సార–(తెలుగు),5.20,10.00

దేవి	రావణాసుర
నటరాజ్	మీటర్
లలితామహల్	దసరా
విజయ్	బలగం